క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలపై కళాప్రదర్శన



కోదూరులో ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్న సారథి కళాకారులు

అర్వపల్లి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కళాకారులు కోరారు. ఈమేరకు బుధవారం అర్వపల్లి మండల పరిధిలోని కోదూరులో కళాప్రదర్శనలు నిర్వహించారు. కంటి వెలుగులో భాగంగా 18ఏళ్లు పైబడినవారందరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీంలీడర్ మేడిపల్లి వేణు, సభ్యులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, రాము, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

నాగారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శ్రీనివాస్

నాగారం : నాగారం మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ధార శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. నాగారం ఎంపీడీఓగా పనిచేస్తున్న గాలి శోభారాణి వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో ఎంపీఓగా పని చేస్తున్న ధార శ్రీనివాస్‌కు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్‌గా వేణు

అర్వపల్లి: తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్‌గా మేడిపల్లి వేణు ఎన్నికయ్యారు. ఈమేరకు బుధవారం అర్వపల్లిలో సాంస్కృతిక సారథి టీం సభ్యులు వేణును జిల్లా టీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా సారథి టీం సభ్యులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, లక్ష్మణ్, పాక ఉపేందర్, గజ్జి మంజుల, కందమల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

చెన్నాపురం గుట్ట లీజు రద్దు చేయాలి



నాగారంలో ధర్నా చేస్తున్న కాశీతండా, శాంతినగర్ గ్రామస్తులు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి ఆవాసం చెన్నాపురం గుట్ట క్రషరింగ్ లీజును రద్దు చేయాలని కాశీతండా, శాంతినగర్ గ్రామస్తులు బుధవారం సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా తాము చెన్నాపురం గుట్టపై రాళ్లుకొట్టుకొని జీవిస్తున్నామని, ఇలాంటి గుట్టను క్రషింగ్ కాంట్రాక్టర్‌కు లీజుకు ఇవ్వడం సరికాదన్నారు. గుట్టను లీజుకు ఇవ్వడంతో తాము జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టలీజును రద్దు చేయాలని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో సయ్యద్, నాగులమీరా, సైదులు, హుస్సేన్, కమాల్, బడేసాబ్, మదర్, సైదా, యాకూబ్ తదితరులు ఉన్నారు.

రాజేందర్‌కు నివాళి

అర్వపల్లి: పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన మేస్త్రి చందనపల్లి రాజేందర్ బుధవారం అనారోగ్యంతో కాసర్లపహాడ్‌లో మృతిచెందాడు. ఆయన కొంతకాలంగా ఈగ్రామంలో నివాసముంటూ టైల్స్ నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. ఈసందర్భంగా అర్వపల్లి దేవస్థాన మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, ఎంపీటీసీ బి.భద్రమ్మ మృతుడికి నివాళులర్పించారు. వారిలో వార్డు సభ్యులు చెరుకు తిరుపతయ్య, చాగంటి ముత్తయ్య, దేవస్థాన డైరెక్టర్ మెండె సురేష్, మచ్చ శ్రీను, మచ్చ సైదులు, బందెల శంకర్, అంగోతు నరేందర్, మచ్చ మహేష్, ఉయ్యాల రాము, సోమయ్య ఉన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

అర్వపల్లి: మండల పరిధిలోని అడివెంల గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ పెరుమాళ్ల పద్మ ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ అర్జున్, వీఎల్ఓ కేఎస్ఎస్ పద్మ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆత్మకూర్–ఎస్(సూర్యాపేట) : వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ ధారావత్ ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీవైఎల్ మండల కార్యదర్శి కలం చర్ల శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి ఆత్మకూర్ మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో పీఓడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, ప్రీతి మృతికి కారకుడైన మహమ్మద్ సైఫ్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో కొరివి మంగమ్మ, ఈరమ్మ, లక్ష్మి, యాకుబి, బక్కమ్మ, కళ్లంచర్ల ఎల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్లకు నిధులు

- జాజిరెడ్డిగూడెం మండలానికి రూ.2.30 కోట్లు మంజూరు
- నెలాఖరుకు పనులు పూర్తి చేయాలని అధికారుల ఆదేశాలు
- ఇప్పటికే పలు గ్రామాల్లో మొదలైన పనులు



అర్వపల్లిలో ఇటీవల వేసిన సీసీరోడ్డు

అర్వపల్లి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధుల నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీరోడ్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని మట్టి రోడ్లకు మహర్దశ చేకూరనుంది. గ్రామాల్లో సీసీరోడ్లు లేక వీధులు మురుగుగుంతలుగా మారి పారిశుద్ధ్య సమస్య తలెత్తుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారు. ఈ నిధులతో సీసీరోడ్ల నిర్మాణం జరిగితే గ్రామాల్లో కొంత వరకు ఇబ్బందులు తీరనున్నాయి.

ఆయా గ్రామాల వారీగా మంజూరైన నిధులు..

జాజిరెడ్డిగూడెం మండలానికి 2022–23 ఆర్థిక సంవత్సరానికిగాను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ. 2.30 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో కొన్ని గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి. లోయపల్లికి రూ.10 లక్షలు, నాణ్యతండాకు రూ.10లక్షలు, కోదూరుకు రూ.5లక్షలు, కొమ్మాలకు రూ. 5లక్షలు, కోమటిపల్లికి రూ.10లక్షలు, కాసర్లపహాడ్‌కు రూ. 5లక్షలు, అర్వపల్లికి రూ. 15లక్షలు, పర్సాయపల్లికి రూ. 10లక్షలు, బొల్లంపల్లికి రూ. 10లక్షలు, వేల్పుచర్లకు రూ. 15లక్షలు, రామన్నగూడేనికి రూ. 15లక్షలు, జాజిరెడ్డిగూడేనికి రూ. 20లక్షలు, అడివెంలకు రూ.25లక్షలు, కుంచమర్తికి రూ. 25లక్షలు, ఉయ్యాలవాడకు రూ. 25లక్షలు, సూర్యనాయక్‌తండాకు రూ. 5లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

ఇబ్బందులు తీరనున్నాయి



అడివెంల గ్రామానికి ఉపాధిహామీ పథకం కింద రూ. 25 లక్షలు మంజూరు కావడం హర్షణీయం. ఈ నిధులతో గ్రామంలో సీసీరోడ్లు నిర్మిస్తే ఇబ్బందులు తీరనున్నాయి. ఇప్పటి వరకు వీధులు సీసీరోడ్లు లేక అధ్వానంగా ఉన్నాయి.

– వజ్జె సైదులు, అడివెంల

ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి



2022–23 ఆర్థిక సంవత్సరానికిగాను మండలానికి రూ. 2.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాన్ని ఈనెలాఖరుకు పూర్తి చేయాలి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పనులు మొదలయ్యాయి. అందరూ సర్పంచ్‌లు పనులను సకాలంలో పూర్తి చేయాలి.

– అశోక్, పీఆర్ ఏఈఈ

సీతారామాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జలబిందెలతో మహిళలు

నూతనకల్ : మండల పరిధిలోని వెంకెపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని ప్రారంభించి 16రోజులు పూర్తయిన సందర్భంగా దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి



కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట), నాగారం : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటీ, పరీక్ష, కంప్యూటర్, పాఠ్య పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తున్న నాగారం మండల పరిధిలోని ఫణిగిరి మేరీ మదర్ ఆఫ్ హోప్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఫీజుల పేరుతో దోపిడీ చేస్తూ విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేశబోయిన వంశీ, శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎస్పీ నాగభూషణం



మాట్లాడుతున్న డీఎస్పీ నాగభూషణం

నూతనకల్ : అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్‌కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలోని విజయమేరీ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు ఆధార్, బ్యాంక్ సంబంధిత విషయాలు చెప్పొద్దని సూచించారు. ఫోన్ చేసిన అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్, డెబిట్ కార్డుల సమాచారాన్ని అందిస్తే నష్టపోతారని తెలిపారు. విద్యార్థులు సంబంధిత విషయాలను తల్లిదండ్రులతో పాటు గ్రామ ప్రజలకు సమాచారం అందించి సైబర్ నేరాలను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, ఎస్ఐ ప్రసాద్ గౌడ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి



కోటపహాడ్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

ఆత్మకూర్–ఎస్(సూర్యాపేట): పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామంలో నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయానికి 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి, 10 గంటలు కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను, డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడు ఎకరాలు, దళిత బంధు ఇవ్వకుండా దళితులను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, నామ ప్రవీణ్, సోమశేఖర్, మల్లయ్య, పవన్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే పిల్లలమర్రి సొసైటీ



మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు మహేష్

భానుపురి (సూర్యాపేట) : పిల్లలమర్రి మత్స్య కార్మిక సొసైటీతో రాయినిగూడెం సొసైటీకి ఎలాంటి సంబంధం లేదని, ప్రభుత్వ నిబంధనల మేరకే పిల్లలమర్రి సొసైటీని అధికారులు ఏర్పాటు చేసినట్లు పిల్లలమర్రి మత్స్యకార్మిక సొసైటీ అధ్యక్షుడు తూటిపల్లి మహేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. 2018లోనే ప్రభుత్వ నిబంధనల మేరకు పిల్లలమర్రి మత్స్యసొసైటీని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. సూర్యాపేట పట్టణానికి చెందిన కొందరు సొసైటీ నాయకులు కావాలనే సొసైటీ కాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేశారని, ఈ సమయంలో రూ.5లక్షలు డిమాండ్ చేశారని విమర్శించారు. రాయినిగూడెం సభ్యులకు అదే గ్రామంలోని కేతబోయిన చెరువు, ఊరకుంటతో పాటు చెక్‌డ్యాంలు, సూర్యాపేట సద్దల చెరువులో సగభాగం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు తుటిపల్లి శ్రీను, వీరయ్య, సత్తయ్య, సాంబయ్య, నూతి సైదులు, చింతకాయల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్

సూర్యాపేట రూరల్: పురాతన దేవాలయాలకు పుట్టినిల్లు పిల్లలమర్రి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రిలో కొలువై ఉన్న శ్రీచెన్నకేశవస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 3వ తేదీ నుంచి 8వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్‌కుమార్, కొరివి సతీష్, చెరుకుపల్లి చిన మల్లయ్య, శ్రీనివాస్, జెర్రిపోతుల భిక్షం, గవ్వ కేశవ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, సట్టు అచ్చయ్య, ఉపేందర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీజీయూఎస్‌తోనే ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం

పెన్‌పహాడ్ : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీజీయూఎస్)తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సాధ్యమవుతుందని టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీలాల్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వస్రాంనాయక్ అన్నారు. బుధవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని పొట్లపహాడ్, దోసపహాడ్, గాజులమల్కాపురం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు కేసులను ప్రభుత్వం పరిష్కరించి రీ షెడ్యూల్‌ను విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భగ్గులాల్‌నాయక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు దశరథ నాయక్, సక్రునాయక్, భిక్షం నాయక్, జాను, శంకర్, లింగా, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోదూరు యూపీఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

అర్వపల్లి: మండల పరిధిలోని కోదూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ఎస్ఎంసీ చైర్మన్ దశరథ, హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు అశోక్, సాయిలు, రాము, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం వృథా కానివ్వం



సూర్యాపేటలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూర్‌లో నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వబోమని మహాజన సోషలిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజయ్య అన్నారు. మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వర్గీకరణ పోరాటంలో సురేందర్, దామోదర్, మహేష్, భారతి వంటి ఎందరో ఉద్యమ వీరులను కోల్పోయామని తెలిపారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పుట్టాల మల్లేష్, చింతలపాటి చిన్న శ్రీరాములు, పిడమర్తి నాగేశ్వరి, ఎర్ర వీరస్వామి, కనుకుంట్ల వెంకన్న, గ్యార కనకయ్య, ములకలపల్లి రవి, దైద వెంకన్న, వెంకట రాములు, మేడి కృష్ణ, చింత సతీష్, గంట లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్– ఎస్(సూర్యాపేట) : ఎస్సీ వర్గీకరణకు ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు వృథాపోవని, ఎస్సీ వర్గీకరణ సాధించే వరకూ పోరాడుతామని ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్ మేడి కృష్ణ అన్నారు. మాదిగ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ములకలపల్లి రవి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ బత్తుల వెంకట్ రాములు మాదిగ, చెరుకుపల్లి కిరణ్ మాదిగ, మిరియాల చిన్ని, పాల్వాయి వెంకటేష్ మాదిగ, ములకలపల్లి మధు మాదిగ, కొప్పుల కళింగ రెడ్డి, తిప్పర్తి గంగరాజు మాదిగ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పోరాడిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు బుధవారం తిరుమలగిరిలో ఎంఎస్‌పీ మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమయ్య, కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి శ్రీను, పత్తెపురం యాదగిరి, గోపాల్దాస్ రంజిత్, గజ్జల అనుదీప్, బోడ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

టీడీపీతోనే పేదలకు న్యాయం

సూర్యాపేటటౌన్ : టీడీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాతాల రాంరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయడం వల్లే ఆర్థిక వనరులు సమకూరుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ధరావత్ వెంకన్ననాయక్, చౌడోజు వీరాచారి, వంశీ, అలీ, సైదమ్మ, గోవిందాచారి, గాజుల వెంకన్న, సైదులు, లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఆత్మకూర్– ఎస్(సూర్యాపేట) : మండల కేంద్రంలోని పుప్పాలగూడేనికి చెందిన పుప్పాల సోమయ్యకు రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈసందర్భంగా చెక్కును బుధవారం స్థానికంగా సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో పుప్పాల సురేష్, కుంభ శ్రీనివాస్‌రెడ్డి, పుప్పాల వెంకటయ్య, మెట్టు వెంకన్న, పుప్పాల క్రిష్టయ్య, కోదూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మణెమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు మణెమ్మ ఆకస్మిక మృతి సంఘానికి, వారి కుటుంబానికి తీరని లోటని, బాధిత కుటుంబానికి ప్రజాపంథా పార్టీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, ప్రజా పంథా సూర్యాపేట పట్టణ కార్యదర్శి గులామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం



చీదెళ్లలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



ఈటూరులో కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ కూరం మణి

పెన్‌పహాడ్: అంధత్వ నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అన్నారు. బుధవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి, సమస్యలు ఉన్న వారికి అద్దాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, గుర్రం అమృతారెడ్డి, బిజిగ గోపి, కీర్తి వెంకట్రావు, మరిపల్లి సంతోష్, జాల సైదులు, ఆవుల అంజయ్య, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నాగారం : కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కూరం మణివెంకన్న కోరారు. బుధవారం నాగారం మండల పరిధిలోని ఈటూరులో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో 105 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పేరాల సరితయాదగిరి, డాక్టర్ హర్షవర్ధన్, ఆప్తోమెటిస్ట్ డాక్టర్ ఉమ, ఏఎన్ఎం కళమ్మ, సూపర్‌వైజర్ వినోద, వైద్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారిణి మల్లెల వందన కోరారు. బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి కాలనీలో కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, తిరుమని యాదగిరి, వెంకన్న, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

సూర్యాపేట: మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న దళితుడి పట్ల మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి దుర్భాషలాడటాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు ఖండించారు. ఈమేకు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జాతి వృత్తిని నమ్ముకొని చెప్పులు కుట్టుకొని బతికే సామాన్య వ్యక్తిపై ఓ అధికారి ఇలా దుర్భాషలాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో యాతాకుల రాజన్న, ఎర్ర వీరస్వామి, పుట్టల మల్లేష్, నాగేశ్వరి, మేడి కృష్ణ, బత్తుల వెంకట్‌రాములు, గంట లింగయ్య, చింత సైదులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని రోళ్ల బండతండాలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేరాల లక్ష్మణ్‌రావు, రమావత్ మంగ్తా నాయక్, ధరావతు శ్రీనివాస్ నాయక్, జంపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

→ బీఆర్ఎస్‌తో అన్ని రంగాల్లో అభివృద్ధి

చివ్వెంల(సూర్యాపేట) : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు అన్నారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కలకొండ కరుణ శ్యాంసన్, మండల ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యం, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, మున్న సైదులు యాదవ్, పబ్బునాగయ్య, గోగుల వీరబాబు. గోగుల నరేష్, గ్యార బాబు, జంపాల సంతోష్, తాటి నాగార్జున్, బండారు సాయి, పొన్నం సందీప్, జంపాల రాంబాబు, వెంకటేష్, సైదులు, యలమంచి, సాగర్, సాయి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

→ ఆర్థిక స్వావలంబన సాధించాలి

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసమే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, పథకం లబ్ధిదారులు ఆర్థిక స్వావలంబన సాధించాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని కోరారు. ఈమేరకు బుధవారం మేడిపల్లిలో లబ్ధిదారుల యూనిట్లను ప్రారంభించారు.

→ గ్రామగ్రామాన అభివృద్ధి పనులు

అర్వపల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామగ్రామాన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంపీపీ మన్నె రేణుక అన్నారు. అర్వపల్లి మండల పరిధిలోని అడివెంల గ్రామంలో బుధవారం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.25లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మవెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, వార్డు సభ్యులు, మద్ది అంజయ్య, మాదగాని అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గంగ తదితరులు పాల్గొన్నారు.

→ సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుంగతుర్తి: మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీసీరోడ్డు పనులను బుధవారం డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలతో గ్రామంలో సీసీరోడ్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్‌లు నకిరేకంటి విజయ్, నల్లు రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్, నిరంజన్ రెడ్డి, సింహాద్రి, యాదయ్య, లింగయ్య, ఉప్పులయ్య, కరుణాకర్, చంద్రయ్య పాల్గొన్నారు.

→ ధర్నాను విజయవంతం చేయాలి

తుంగతుర్తి: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. ఈమేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.